షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 210 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 12 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 210 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE June 12, 2024 PAGES : 8 PRICE : 3/-

## జూన్ 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు

సభ్యుల ప్రమాణం..కొత్త స్పీకర్ ఎంపిక

న్యూఢిల్లీ,జూన్11(షణ్ముఖవెలుగు): కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరిన వేళ, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను కూడా నిర్వహించేందుకు కసరత్తు మొదలయ్యింది. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. అంతకంటే ముందుగా కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారం

మిగతా 2లో..





## నేటి చంద్రబాబు ప్రమాణానికి
# మోడీ రాక

### మోడీతో పాటు అమిత్ షా పర్యటనా ఖరారు

- మోడీ రాకతో భారీగా బందోబస్తు ఏర్పాటు
- పలువు ఎన్‌డిఎ పాలిత సిఎంల రాక
- చంద్రబాబు ప్రమాణానికి స్టార్ హీరోలు
- చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రజనీలకు ఆహ్వానం
- వారితో పాటు పలువురు టాలీవుడ్ హీరోలకూ పిలుపు
- జగన్‌కు ఫోన్ చేసిన బాబు
- అందుబాటులోకి రాని జగన్
- సింగపూర్, కొరియా కాన్సులేట్ జనరల్స్ రాక
- తెలంగాణ సిఎం రేవంత్‌కు ఆహ్వానం లేనట్లే



అమరావతి,జూన్11(షణ్ముఖవెలుగు): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ పర్యటన ఖరారైంది. ఈనెల 12న కేసరపల్లి ఐటి పార్కు ప్రాంగణంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరు కానున్నారు. 12వ తేదీ ఉదయం 8.20 గం.లకు ఢిల్లీ నుండి విమానంలో బయలుదేరి ఉ .10.40.గం.లకు గన్నవరం

మిగతా 2లో..



## గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో చంద్రబాబు భేటీ

మద్దతు లేఖల సమర్పణ.. ప్రమాణానికి అనుమతి

అంతకుముందే గవర్నర్‌ను కలసిన కూటమి నేతలు

ఎన్‌డిఎ నేతగా చంద్రబాబును ఎన్నుకున్న లేఖ అందచేత

విజయవాడ,జూన్11(షణ్ముఖవెలుగు): ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడానికి రంగం సిద్దం అయ్యింది. దీనికి సంబంధించిన ప్రక్రియ కూడా

మిగతా 2లో..

## స్టేట్ ఫస్ట్ అన్నదే
# నినాదం
## అమరావతే మన రాష్ట్ర రాజధాని

### అభివృద్ధి కోసం అహరహరం కృషి

- సాధింపు చర్యలకు పూర్తిగా దూరం
- తప్పుచేసిన వారిని మాత్రం వదిలేది లేదు
- ప్రజలు ఇచ్చిన తీర్పుతో సమిష్టి కృషిచేస్తాం
- శిథిల రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు మళ్లిస్తా..
- ఆర్థిక రాజధానిగా విశాఖపట్టణం అభివృద్ధి
- పోలవరం ప్రాజెక్టుతో పొలాలకు నీళ్లు రప్పిస్తాం
- కేంద్రంలో ఎపికి మూడు పదవులతో సముచిత స్థానం
- ఎన్డీయే పక్ష నేతగా ఎన్నికయ్యాక బాబు కీలక ప్రసంగం



అమరావతి,జూన్11(షణ్ముఖవెలుగు): రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని తీర్పును ప్రజలు ఇచ్చారని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అందుకు అనుగుణంగా స్టేట్ ఫస్ట్ అన్న విధానంతో ముందుకు పోతామని చంద్రబాబు అన్నారు. సిఎం అయినా ఎవరైనా అంతా ఒక్కటేనని, ప్రజలే మనకు ముఖ్యమని అన్నారు. తెదేపా-జనసేన-భాజపా కూటమి శాసనసభా పక్ష భేటీ విజయవాడలో జరిగింది. ఈ సమావేశంలో ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా చంద్రబాబును ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'ఎన్డీయే శాసన సభాపక్ష నేతగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజలు చొరవ చూపారు. ప్రజలు ఇచ్చిన తీర్పును నిలబెట్టుకోవాల్సిన

మిగతా 2లో..

### టిడిపిఎల్పీ నేతగా చంద్రబాబు
## ఏకగ్రీవ ఎన్నిక

శాసనసభాపక్ష నేతగా బాబును ఎన్నుకున్న నేతలు

పవన్ కళ్యాణ్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదం



అమరావతి,జూన్11(షణ్ముఖవెలుగు): టీడీఎల్పీ నేతగా అధినేత చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అచ్చన్నాయుడు ప్రతిపాదనను ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం శాసనసభ పక్ష నేతగా చంద్రబాబు పేరును జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడలోని ఏ కన్వెన్షన్‌లో కూటమి నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరి, కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అనంతరం చంద్రబాబును శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నట్లు.. గవర్నర్‌కు కూటమి పక్షాల నేతలు లేఖ ఇవ్వనున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు.. సాయంత్రానికల్లా చంద్రబాబును గవర్నర్ ఆహ్వానించనున్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో రాజధాని గ్రామాలలో

మిగతా 2లో..

### గత ఐదేళ్లు విపత్కర పరిస్థితులు
## ఎదుర్కొన్నాం

కష్టాల్లో ఉన్న ఎపిని గాడిలోపెట్టే బాధ్యత చంద్రబాబుదే

బాబు అనుభవం ఎపి అభివృద్ధికి దోహదపడుతుంది

కలసికట్టుగా కూటమిని గెలిపించాం.. అభివృద్ధి చేసిచూపుదాం

కూటమి భేటీలో జనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి



అమరావతి,జూన్11(షణ్ముఖవెలుగు): గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ విపత్కర పరిస్థితులు ఎదుర్కొందని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. ఎన్డీయే కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా చంద్రబాబు పేరును పవన్ ప్రతిపాదించారు. కష్టాల్లో ఉన్న ఏపీని గాడిన పెట్టేందుకు చంద్రబాబు లాంటి అనుభవజ్ఞుడైన నాయకుడు అవసరం అని చెప్పారు. అనంతరం చంద్రబాబును పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్ హాలులో మంగళవారం ఎన్డీయే

మిగతా 2లో..

## ఎన్‌డిఎ మంత్రివర్గం 'పరివార్ మండల్'

వారసులకే మంత్రిపదవుల్లో పెద్దపీట

పలువురి పేర్లు ప్రస్తావిస్తూ రాహుల్ విమర్శలు

ప్రియాంక పోటీచేసివుంటే మోడీ ఓడిపోయేవారు

రాయబరేలి పర్యటనలో రాహుల్ సంచలన వ్యాఖ్య



న్యూఢిల్లీ,జూన్11(షణ్ముఖవెలుగు): అనువంశిక రాజకీయాలపై మోడీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మంగళవారం తూర్పారబట్టారు. ఎన్‌డిఎ మంత్రివర్గాన్ని 'పరివార్ మండల్' అని ఆయన

మిగతా 2లో..

### నీట్ పరీక్ష రద్దు చేయడం
# కుదరదు

దానికున్న ప్రతిష్టను దెబ్బతీయడమే అవుతుంది

నీట్ అక్రమాలపై పిటిషన్‌ను విచారించిన సుప్రీం

విచారణను జూలై 8కి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ,జూన్11(షణ్ముఖవెలుగు): వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ - 2024 పరీక్షలో అవతవకలు జరిగినట్లు గత కొన్ని రోజులుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్న క్రమంలోనే నీట్ ప్రవేశ పరీక్షను రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలైంది. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అమనుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. పరీక్షను రద్దు చేయడం అంత సులువు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇది మీరు అనుకున్నంత సులభం కాదు.

మిగతా 2లో..



## జనసేన శాసనసభాపక్ష నేతగా పవన్ కళ్యాణ్

ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు

అమరావతి,జూన్11(షణ్ముఖవెలుగు): జనసేన శాసనసభ పక్ష నాయకుడిగా పవన్ కల్యాణ్ ఎన్నికయ్యారు. మంగళవారంఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన శాసనసభ పక్ష సమావేశం నిర్వహించారు. తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో జనసేన శాసనసభ పక్ష నాయకుడిగా పవన్‌ను ప్రతిపాదించారు. సభ్యులందరూ ఏకగ్రీవంగా బలపరిచారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి 164 సీట్లు సాధించిన విషయం తెలిసిందే. కూటమిలో భాగమైన జనసేన 21 సీట్లు

మిగతా 2లో..

## కూటమిపై ప్రజల విశ్వాసం

వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

బిజెపి ఎమ్మెల్యేల భేటీలో పురంధేశ్వరి



విజయవాడ,జూన్11(షణ్ముఖవెలుగు): కూటమిపై ప్రజల విశ్వాసం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, బిజెపి ఎమ్మెల్యేల భేటీలో పురంధేశ్వరి అన్నారు. ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం ఉదయం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ ఎమ్మెల్యే లతో సమావేశం అయ్యారు. శాసన సభ పక్ష నేత ఎంపికపై చర్చలు జరిపారు. అధిష్టానం ప్రకటనకు అందరూ కట్టుబడి ఉండాలని నిర్ణయించారు. అనంతరం పురందేశ్వరి పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి కూటమి సమావేశం జరుగుతున్న ఎ కన్వెన్షన్‌కు బయలుదేరి వెళ్లారు. సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు కూటమిపై

మిగతా 2లో..

# జూన్ 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

చేయాల్సి ఉంది. వీటికోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకు వీటిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జూన్ 24-25 తేదీల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం, జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండొచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోదీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న తెదేపా, జేడీయూ ఆ పదవిని ఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలు సైతం స్పీకర్ పోస్టుకు పట్టుబట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరోపక్క, రాజస్థాన్ కోటా స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వొచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది.

# ఎన్‌డిఏ మంత్రివర్గం 'పరివార్ మండల్'

మొదటిపేజీ తరువాయి..

అభివర్ణించారు. మోడీ 3.0 ప్రభుత్వంలో పలువురు మంత్రులు రాజకీయ కుటుంబాల నుంచి వచ్చినవారేనని రాహుల్ పేర్కొన్నారు. 'తరాల పోరాట సంప్రదాయాన్ని, సేవను, త్యాగాన్ని ఆశ్రితపక్షపాతంగా పేర్కొనేవారు తమ 'సర్కారీ పరివార్'కు అధికార విల్లును పంచిపెడుతున్నారు' అని రాహుల్ 'ఎక్స్' పోస్ట్‌లో ఆరోపించారు. 'మాటలు, చేతలకు మధ్య ఈ తేడా పేరు నరేంద్ర మోడీ' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఎన్‌డిఎ 'పరివార్ మండల్'లో భాగంగా మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ కుమారుడు హెచ్‌డి కుమారస్వామి, మాజీ కేంద్ర మంత్రి మాధవరావు సింధియా కుమారుడు జోతిరాదిత్య సింధియా, అరుణాచల్ ప్రదేశ్ తొలి ప్రోటెమ్ స్పీకర్ రించిన్ ఖరు కుమారుడు కిరణ్ రిజిజు, మహారాష్ట్ర మాజీ మంత్రి ఏక్‌నాథ్ ఖడ్సే కుమార్తె రక్షా ఖడ్సే, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ మనుమడు జయంత్ చౌదరి, మాజీ కేంద్ర మంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ కుమారుడు చిరాగ్ పాశ్వాన్, మాజీ ఎంపి, మధ్య ప్రదేశ్ మంత్రి జయశ్రీ బెనర్జీ అల్లుడు జెపి నడ్డా పేర్లను రాహుల్ తన పోస్ట్‌లో ప్రస్తావించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ కుమారుడు రామ్ నాథ్ ఠాకూర్, మాజీ కేంద్ర మంత్రి ఎర్రన్నాయుడు కుమారుడు రామ్ మోహన్ నాయుడు, మాజీ ఎంపి జితేంద్ర ప్రసాద కుమారుడు జితిన్ ప్రసాద, హర్యానా మాజీ ముఖ్యమంత్రి రావు బీరేంద్ర సింగ్ కుమారుడు రావు ఇందర్‌జీత్ సింగ్, మాజీ కేంద్ర మంత్రి వేద్ ప్రకాశ్ గోయల్ కుమారుడు పీయూష్ గోయల్, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియంత్ సింగ్ మనుమడు రవ్‌నీత్ సింగ్ బిట్టు, అప్నా దళ్ వ్యవస్థాపకుడు సోనేలాల్ పటేల్ కుమార్తె అనుప్రియా పటేల్, ఉత్తర ప్రదేశ మాజీ మంత్రి మహారాజ్ ఆనంద్ సింగ్ కుమారుడు కీర్తి వర్ధమాన్ ప్రముఖులకే మోదీ ప్రాధాన్యం ఇచ్చారని.. అందుకే అక్కడ భాజపాకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు.

ఈ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రియాంకగాంధీ పోటీ చేసి ఉంటే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓడిపోయేవారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కనీసం రెండు, మూడు లక్షల ఓట్ల తేడాతో తన సోదరి చేతిలో పరాజయం పాలయ్యేవారని చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో నిర్వహించిన ప్రత్యేక సభలో పాల్గొన్న రాహుల్, ప్రియాంక గాంధీలు.. లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటులో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి బలాన్ని తగ్గించేందుకు రాయ్‌బరేలీ, అమేఠీలతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో 'ఇండియా' కూటమి పార్టీలన్నీ ఐకమత్యంతో పోరాడాయి' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల్లో మెరుగైన ఫలితాల విషయంలో అహం ప్రదర్శించబోమని, ప్రజాప్రయోజనాల కోసం కృషి చేస్తామని తెలిపారు. అయోధ్య రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమంలో అమేఠీ, రాయ్‌బరేలీల్లో హస్తం పార్టీకి ప్రజలు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఈ రోజు దేశమంతా అవధ్ (అయోధ్య) వైపు చూస్తోందని.. స్వచ్ఛమైన, అంకితభావంతో కూడిన రాజకీయాలు అవసరమనే సందేశాన్ని ఈ ప్రాంతం చాటిచెప్పినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో రోజూ రెండు, మూడు గంటలు మాత్రమే నిద్రకు కేటాయించి, మిగతా సమయంలో పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యానని చెప్పారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ శ్రేణుల సమన్వయంతోనే యూపీలో భారీ విజయాలను నమోదు చేసినట్లు చెప్పారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కంచుకోటలైన రాయ్‌బరేలీ నుంచి రాహుల్‌గాంధీ, అమేఠీ నుంచి కిశోరీలాల్ శర్మ గెలుపొందిన విషయం తెలిసిందే. అయోధ్య క్షేత్రం ఉన్న ÷జాబాద్‌లో కమలం అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ లల్లూ సింగ్‌పై ఎస్పీ దళిత నేత అవధేశ్ ప్రసాద్ విజయం సాధించారు. మరోవైపు.. యూపీలోని మొత్తం 80 స్థానాల్లో ఎస్పీ 37, కాంగ్రెస్ 6 సీట్లు సాధించాయి. భాజపా 33 స్థానాలకే పరిమితమైంది.

# జనసేన శాసనసభాపక్ష నేతగా పవన్ కళ్యాణ్

మొదటిపేజీ తరువాయి..

గెలుచుకుంది. అయితే ఈ నెల 12వ తేదీన ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చంద్రబాబుతో పాటు మరికొంతమంది కూటమి ఎమ్మెల్యేలు కూడా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. జనసేన నుంచి 4 మంత్రి పదవులను అడుగుతారని తెలుస్తోంది. పవన్‌కు డిప్యూటీ సీఎం పదవి ఖరారైనట్టు సమాచారం. తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌కు సైతం మంత్రి పదవి దక్కనుందని టాక్. అయితే సోషల్ మీడియాలో మరో రెండు పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. వాటిలో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌లను మంత్రులుగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. జనసేన కేంద్ర కార్యాలయంలో సోమవారం పవన్ కళ్యాణ్ కీలక నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై పవన్ చర్చించారు. మంత్రి వర్గంలో పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్‌తో పాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఎవరనే దానిపైనా చర్చించినట్టుగా తెలుస్తోంది.



## గత ఐదేళ్లు విపత్కర పరిస్థితులు
# ఎదుర్కొన్నాం

మొదటిపేజీ తరువాయి..

కూటమి ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. చంద్రబాబును ఎన్డీయే కూటమి శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ తీర్మానాన్ని గవర్నర్‌కు పంపనున్నారు. ఆయన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పంపనున్నారు. అనంతరం బుధవారం ఉదయం 11:27 గంటలకు ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తారు. ఎన్నికల్లో కూటమి అద్భుత మెజార్టీతో 164 అసెంబ్లీ స్థానాలు, 21 లోక్ సభ స్థానాలను దక్కించుకుందని జనసేనాని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విజయం దేశం మొత్తానికి స్ఫూర్తినిచ్చిందని చెప్పారు. 'కూటమి ఎలా ఉండాలో అందరం కలిసికట్టుగా చూపించాం. కక్ష సాధింపులు, వ్యక్తిగత దూషణలకు సమయం కాదు. 5 కోట్ల మంది ప్రజలు మనందరిపై నమ్మకం పెట్టుకున్నారు. అభివృద్ధిని సమష్టిగా ముందుకు తీసుకెళ్లాలని పవన్ పిలుపునిచ్చారు. ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజపా కూటమి కలిసి కట్టుగా పోరాడి అద్భుత విజయాన్ని సొంతం చేసుకుందని చెప్పారు. కూటమి శాసన సభాపక్ష నేతగా చంద్రబాబు పేరును ప్రతిపాదించిన అనంతరం పవన్ మాట్లాడారు.

'తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు. అందరం కలిసికట్టుగా పోరాడి అద్భుతమైన మెజారిటీలతో గెలిచాం. 164 శాసనసభ స్థానాలు, 21 ఎంపీలను ఎన్డీయే కూటమి దక్కించుకుంది. అద్భుతమైన విజయం ఇది. కూటమి అంటే ఎలా ఉండాలో రాష్ట్ర ప్రజలు కలిసికట్టుగా చూపించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వం అని ఇప్పటం సభలో చెప్పాం..అదే మాటపై నిలబడ్డాం. ఒడుదొడుకులు ఎదుర్కొన్నాం.. తగ్గాం.. ప్రజల్లో నమ్మకాన్ని పెంచి అద్భుతమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని స్థాపించ బోతున్నాం. కక్ష సాధింపులకు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదు. మనందరం సమష్టిగా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలి. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, శాంతి భద్రతల విషయంలో బలంగా నిలబడతామని చెప్పాం. ఉమ్మడి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సమయంలో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడు కావాలి. నాలుగు దశాబ్దాల అనుభవం, అభివృద్ధిపై అపారమైన అవగాహన, పెట్టుబడులను తీసుకొచ్చే సమర్థత, ప్రతిభ, విదేశాల అధ్యక్షులను తెలుగు రాష్ట్రాల వైపు దృష్టి మళ్లించే శక్తి ఉన్న చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి చాలా అవసరం. ఆయన నలిగిపోయారు. జైల్లో చూశాను. అప్పుడు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పడిన బాధను చూశాను. మంచిరోజులు వస్తాయి.. కన్నీళ్లు పెట్టొద్దని చెప్పాను. ఆ రోజులు వచ్చాయి. చంద్రబాబుకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు చెబుతున్నా.. అద్భుతమైన పాలన అందివ్వాలని కోరుకుంటున్నా అని చెప్పారు. ఈ సందర్భంగా పవన్‌ను చంద్రబాబు ఆలింగనం చేసుకుని ధన్యవాదాలు తెలిపారు.



## స్టేట్ ఫస్ట్ అన్నదే
# నినాదం

మొదటిపేజీ తరువాయి..

బాధ్యత మనపై ఉందన్నారు. 14 ఏళ్లుగా సీఎంగా, 15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని ముందుకెళ్లాం. ఏపీలో చాలా సమస్యలు ఉన్నాయి. రాష్ట్రం పూర్తిగా శిథిలమైంది. సంక్షోభంలో ఉంది. అన్ని వర్గాలు దెబ్బతిన్నాయి. రైతులు అప్పులపాలయ్యారు. పదేళ్ల తర్వాత రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితి. కక్షపూరిత రాజకీయాలు కాకుండా నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్లాలి. మూడు రాజధానులంటూ ఆటలాడే పరిస్థితి ఉండదు. అమరావతి రాజధానిగా ఉంటుంది. విశాఖను ఆర్థిక, ఆధునిక రాజధానిగా చేసుకుందాం అన్నారు. అలాగే కర్నూలును కూడా అబివృద్ధి చేద్దామని అన్నారు. నూటికి నూరు శాతం 3 పార్టీల నేతలు, కార్యకర్తలు సమష్టిగా పనిచేశారు. ఎన్నికల్లో 93 శాతం సీట్లు గెలవడం దేశ చరిత్రలో అరుదు. ఎన్నికల్లో 57 శాతం ఓట్లతో ప్రజలు ఆశీర్వదించారు. ప్రజల తీర్పుతో మనందరిలో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. జనసేన పోటీ చేసిన 21 స్థానాల్లోనూ గెలుపొందింది. భాజపా పోటీ చేసిన 10 స్థానాల్లో 8 సీట్లు గెలుచుకుంది. ప్రజలు ఇచ్చిన తీర్పు వల్ల దిల్లీలో అందరూ గౌరవించారు. ప్రజల తీర్పుతో రాష్ట్ర ప్రతిష్ఠ పెరిగింది. పవన్ కల్యాణ్ సమయస్ఫూర్తిని ఎప్పటికీ మరచిపోలేను. నేను జైలులో ఉన్నప్పుడు ఆయన వచ్చి పరామర్శించారు. తెదేపా, జనసేన పొత్తు పెట్టుకుంటున్నట్లు చెప్పారు. భాజపా, తెదేపా జనసేన కలిసి పోటీ చేస్తాయని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పొత్తు పెట్టుకున్నాం. ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా కలిసి పనిచేశాం..విజయం సాధించామని అన్నారు. మీ అందరి సహకారంతో బుధవారం సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నా. కార్యక్రమానికి ప్రధాని మోదీ, ఎన్డీయే నేతలు హాజరవుతున్నారు. సమష్టిగా ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర సహకారం అవసరం. రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తామని కేంద్ర నేతలు చెప్పారని అన్నారు. ఓటర్లు ఇచ్చిన తీర్పు రాష్ట్ర చరిత్రలో నిలుస్తుంది. పదవి వచ్చిందని విర్రవీగితే ఇదే పరిస్థితి వస్తుంది. తప్పు చేసిన వారిని క్షమిస్తే అలవాటుగా మారుతుంది. తప్పు చేసిన వారికి చట్టపరంగా శిక్ష పడాల్సిన అవసరం ఉంది. విధ్వంస, కక్షా రాజకీయాలను ప్రక్షాళన చేయాలి. నా కుటుంబానికి అవమానం జరిగింది. గౌరవ సభ కాదు.. కౌరవ సభ అని చెప్పి బయటకు వచ్చా. ప్రజాక్షేత్రంలో గెలిచి గౌరవ సభగా చేసి అడుగు పెడతానని చెప్పా. నా శపథాన్ని ప్రజలు గౌరవించారు. గౌరవించిన ప్రజలను నిలబెట్టాలి. పోలవరం పనులు 72 శాతం పూర్తి చేశాం. డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తాం. నదులను అనుసంధానించి ప్రతి ఎకరానికి నీళ్లందిస్తాం అని అన్నారు. సీఎం పర్యటనల సందర్భంగా షాపులు బంద్ చేయడం, రోడ్లు మూసేయడం, పరదాలు కట్టుకోవడం అవన్నీ ఉండవు. సీఎం కూడా మామూలు మనిషే. మామూలు మనిషిగానే వస్తా. మిత్రుడు పవన్‌తో పాటు మేమంతా సామాన్య వ్యక్తులుగానే మీ వద్దకు వస్తాం. మీలో ఒకరిగా ఉంటాం. హోదా సేవ కోసమే తప్ప.. పెత్తనం కోసం కాదు. కాన్వాయ్ వచ్చే సమయంలో ప్రజల్ని ఇబ్బంది పెట్టొద్దని చెప్పాం. ఒక సిగ్నల్‌కి మరో సిగ్నల్‌కి గ్యాప్ పెట్టుకోండి. ఐదు నిమిషాలు లేట్ అయినా పర్వాలేదు కానీ.. ప్రజలకు అసౌకర్యం కలగకూడదని స్పష్టంగా ఆదేశించాం. దాడులు చేసి బాధితులపైనే కేసులు పెట్టే పరిస్థితి ఉండదు. ఏ ఒక్కరి ఆత్మగౌరవానికీ భంగం కలగదు. ప్రజాహితం కోసమే పనిచేస్తాం. ప్రతి నిర్ణయం, ప్రతి అడుగు ప్రజల కోసమే ఉంటుంది. 'స్టేట్ ఫస్ట్' అనే నినాదంతో ముందుకెళ్తాం అని ప్రకటించారు. కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రానికి సముచిత గౌరవం దక్కింది. ముగ్గురు ఎంపీలు కేంద్రంలో మంత్రులుగా ఉండే అవకాశం వచ్చింది. రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మకు క్యాబినెట్‌లో చోటు కల్పించారు. సాధారణ వ్యక్తిగా ఉన్న శ్రీనివాస వర్మకు భాజపా ఎంపీ టికెట్ ఇచ్చినపుడే ఆశ్చర్యం కలిగింది. ఆ తర్వాత ఆరా తీస్తే పార్టీ కోసం చాలా కష్టపడ్డాడని తెలిసింది. సామాన్య కార్యకర్తను గుర్తించిన పార్టీ భాజపా. తెదేపా, జనసేన కూడా అలా చేస్తున్నాయి. పదేళ్ల మోదీ పరిపాలన దేశప్రతిష్ఠను పెంచింది. ప్రపంచంలో భారతీయులకు గుర్తింపు తీసుకొచ్చింది. మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగబోతోంది. ఆయన కల వికసిత్ భారత్- 2047. మనది వికసిత్ ఆంధ్రప్రదేశ్.. ఈ లక్ష్యంతో ముందుకెళ్లాలి' అని చంద్రబాబు అన్నారు.

## టిడిపిఎల్పీ నేతగా చంద్రబాబు
# ఏకగ్రీవ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

సందడి వాతావరణం నెలకొంది. రాజధాని కోసం భూమిచ్చిన రైతులు దాదాపు ఐదేళ్ల పాటు తమ పోరాటాన్ని కొనసాగించారు. వైసీపీ ప్రభుత్వం కారణంగా నానా ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు ఏపీలో ఎన్డీఏ కూటమి ఘన విజయంతో రాజధాని గ్రామాల్లోని రైతులంతా పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుం టున్నారు. బుధవారం చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నేపథ్యంలో రాజధాని గ్రామాల్లో ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. రాజధాని గ్రామ వాసులంతా ఎమ్మెల్యే , ఎంపీ అభ్యర్థులకు ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇంటింటికి తిరిగి స్వీట్ బాక్స్‌లు రాజధాని రైతులు పంపిణీ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారంతో తిరిగి అమరావతికి పునర్జీవం వచ్చిందని చెబుతున్నారు. మొత్తానికి చంద్రబాబు రాకతో అమరావతికి మహర్దశ పట్టిందనే చెప్పాలి.



## నేటి చంద్రబాబు ప్రమాణానికి
# మోడీ రాక

మొదటిపేజీ తరువాయి..

విమానాశ్రయం చేరుకుంటారు. ఉదయం 10.55 గం.లకు అక్కడ నుంచి ఐటి పార్కు ప్రాంగణానికి చేరుకుని ఉ.11 నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.40 గం.లకు గన్నవరం విమానాశ్రయం చేరుకుని 12.45 గం.లకు విమానంలో భువనేశ్వర్ బయల్దేరి వెళ్తారు. మోదీ పర్యటన నేపథ్యంలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు. కాగా సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీతో పాటు, హోం మంత్రి అమిత్ షా హాజరు కానున్నారు. సాధారణంగా ఏదైనా కార్యక్రమానికి మోదీ, అమిత్‌షాల్లో ఒకరు మాత్రమే హాజరు అవుతుంటారు. కానీ దీనికి మాత్రం ఇద్దరూ వస్తున్నారు. ఎన్డీయే కూటమిలో టీడీపీ అధినేత ప్రాధాన్యానికి ఇది నిదర్శనంగా చెబుతున్నారు. మరి కొందరు కేంద్ర మంత్రులు, పొరుగు రాష్ట్రాల సీఎంలు కూడా హాజరవుతున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. తమిళనాడు నుంచి కొందరు మంత్రులతో ఒక సౌహార్ద ప్రతినిధి బృందం హాజరవు తోంది. పోయినసారి జగన్మోహన రెడ్డి ప్రమాణ స్వీకారానికి అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్, తమిళనాడు సీఎం స్టాలిన్ హాజరయ్యారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానాలను ఎన్డీయే కూటమి సీఎంలకే పరిమితం చేయడంతో పొరుగు రాష్ట్రా ముఖ్యమంత్రులు రావడం లేదు. ఈ క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్‌కు కూడా ఆహ్వానం పంపకపోవచ్చని తెలుస్తోంది. ప్రమాణస్వీకార వేదికను బాగా విశాలంగా ఏర్పాటు చేస్తున్నారు. సుమారు ఏభై వేల మంది కూర్చోవడానికి వీలుగా మైదానంలో కుర్చీలు ఏర్పాటు చేస్తున్నారు. అంతకు మించి వచ్చిన వారు ప్రాంగణం బయట ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వారి కోసం ప్రాంగణం బయట డిజిటల్ తెరలు ఏర్పాటు చేస్తున్నారు. వివిధ జిల్లాల్లో వస్తున్న స్పందనను బట్టి ఈ సభకు సుమారుగా లక్ష నుంచి లక్షన్నర మంది హాజరు కావచ్చునని టీడీపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పది వేల వాహనాలు రావచ్చునన్న లెక్కతో వాటికి సరిపోను పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక అతిథులుగా జగన్ బాధితులు హాజరవుతున్నారు. జగన్ ప్రభుత్వంలో వేర్వేరు కారణాలతో బాధితులుగా మారిన 112 మందిని గుర్తించి, వారికి ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపించారు. కర్నూలు జిల్లాలో పోలీసులు వేధిస్తున్నారంటూ కుటుంబంతో సహా సామూహికంగా ఆత్మహత్య చేసుకున్న అబ్దుల్ సలాం బంధువులను ఈ కార్యక్రమం కోసం పిలిచారు. అలాగే, ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసి డోర్ డెలివరీ చేసిన దళిత డ్రైవరు సుబ్రహ్మణ్యం కుటుంబసభ్యులకు ఆహ్వానం అందింది. కరోనా సమయంలో మాస్క్‌లు అడిగిన నర్సీపట్నం డాక్టర్ సుధాకర్‌ను వేధించి ఆయన చావుకు సర్కార్ కారణమైంది. ఆయన కుటుంబసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి అగ్ర కథానాయకుడు చిరంజీవి హాజరుకానున్నారు. రాష్ట్ర విశిష్ట అతిథిగా హాజరు కావాలని కోరుతూ చిరంజీవికి ప్రత్యేక ఆహ్వానం అందింది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో చిరంజీవి విజయవాడ బయలుదేరారు. ఆయనతోపాటు జూనియర్ ఎన్టీఆర్‌కు కూడా ఆహ్వానం అందింది. దేవర చిత్రం షూటింగ్‌తో బిజీగా ఉన్న తారక్ కూడా ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు అయ్యే అవకాశం ఉంది. అలాగే రజినీకాంత్, మోహన్ బాబు, రామ్‌చరణ్, అల్లు అర్జున్, నారా రోహిత్ తో పాటు మరికొందరు సినీ తారలకు ఆహ్వానం అందినట్లు సమాచారం.

## చంద్రబాబు కాన్వాయ్ వెంట మహిళ పరుగు
### కాన్వాయ్ ఆపి ఆమెతో ముచ్చటించిన బాబు

విజయవాడ,జూన్11(షణ్ముఖవెలుగు): తనని చూసేందుకు కాన్వాయ్ వెంట పరుగులు పెట్టిన ఓహిళను చూసి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు.. కారు ఆపి ఆమెను పలకరించిన ఆసక్తికర ఘటన విజయవాడలో చోటు చేసుకుంది. ఎన్డీయే కూటమి శాసనసభాపక్ష సమావేశం మంగళవారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది.

సమావేశం అనంతరం ఉండవల్లికి ప్రయాణమైన చంద్రబాబును చూసేందుకు ఓ మహిళ కాన్వాయ్ వెంట పరుగులు పెట్టింది. ఆమెను కారులో నుంచి చూసిన చంద్రబాబు వెంటనే కాన్వాయ్ ఆపి దగ్గరకు పిలిచి మాట్లాడారు. తన పేరు నందిని అని.. తమరిని చూసేందుకు మదనపల్లి నుంచి వచ్చానని చెప్పింది. సెక్యూరిటీని వారించి చంద్రబాబు ఆమె వివరాలు తెలుసుకున్నారు. కష్టం ఫలించి.. మా కోరిక మేరకు సీఎం అయ్యారు సార్.. ఒక్కసారి మీ కాళ్లు మొక్కుతానని ఆ మహిళ అనగా.. చంద్రబాబు సున్నితంగా వారించారు. ఆమెను ఆప్యాయంగా పలకరించి ఫొటో దిగారు. తనకు జ్వరం ఉన్నా చూడటానికి వచ్చానని చెప్పగా.. ముందు ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఆమె ఎక్కడ ఉంటారో తెలుసుకొని అవసరమైన వైద్యం అందించాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు.





# కూటమిపై ప్రజల విశ్వాసం

మొదటిపేజీ తరువాయి..

విశ్వాసంతో మంచి విజయం అందించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన భరోసాను తమ పని తీరుతో నిల బెట్టుకుంటామని స్పష్టం చేశారు. శాసనసభ పక్ష సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలు వివరిస్తామన్నారు. బుధవారం చంద్రబాబు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా వస్తున్నారని, రాష్ట్ర బీజేపీ పక్షాన రేపు తామంతా ఆ సభలో పాల్గొంటామని పురందేశ్వరి పేర్కొన్నారు. కాగా తెలుగుదేశం అధినేత చంద్రబాబును టీడీఎల్పీ నేతగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు ప్రతిపాదన చేయనున్నారు. అలాగే ఎన్డీఏ పక్షాల తరపున ఎన్డీఏ శాసనసభ పక్ష నేతగా చంద్రబాబు పేరును జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ప్రతిపాధించనున్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దీనిని బలపరచనున్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో
# చంద్రబాబు భేటీ

మొదటిపేజీ తరువాయి..

పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మంగళవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నారా చంద్రబాబు నాయుడును గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆహ్వానించారు. ఆ క్రమంలో తనకు మద్దతు ఇచ్చిన 163 మంది ఎమ్మెల్యేల జాబితాను ఈ సందర్భంగా గవర్నర్‌కు చంద్రబాబు అందజేశారు. భేటీ అనంతరం రాజ్‌భవన్ నుంచి ఉండవల్లి నివాసానికి బయలుదేరి వెళ్లారు. అంతకుముందు కూటమి నేతలు అచ్చన్నాయుడు, నాదెండ్ల మనోహన్, పురందేశ్వరిలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలసి చంద్రబాబును నాయుకుడిగా ఎన్నికున్నట్లు లేఖ అందించారు. ఆయనను సిఎంగా ఆహ్వానించాలని కోరారు. దీంతో చంద్రబాబు ప్రమాణానికి లైన్ క్లియర్ అయ్యింది.

రాజ్‌భవన్‌లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ఎన్డీయే కూటమి నేతలు కలిశారు. టీడీపీ తరపున అచ్చెన్నాయుడు, బిజెపి నుంచి పురంధేశ్వరి, జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. సభా నాయకుడిగా చంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ చేసిన తీర్మానాన్ని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందజేశారు. 164 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్‌కు ఎన్డీయే కూటమి నేతలు లేఖ ఇచ్చారు. ఈ తీర్మానాన్ని పరిశీలించిన గవర్నర్.. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కూటమి నేతలను ఆహ్వానించారు.

గవర్నర్‌తో భేటీ అనంతరం కూటమి నేతలు మీడియాతో మాట్లాడారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటు అంశాలను వివరించామని తెలిపారు. శాసనసభా పక్ష నేతగా చంద్రబాబును మూడు పార్టీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఆ వివరాలను గవర్నర్‌ను కలిసి అందజేశామని చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు చంద్రబాబును ఆహ్వానించాలని కోరామన్నారు. సాయంత్రం గవర్నర్ కార్యాలయం నుంచి రాజ్యాంగపరంగా పిలుపు వస్తుందన్నారు. బుధవారం నాడు చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. జనసేన పీఏసీ ఛైర్మ్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ఈ విజయం ప్రజల విజయంగా భావిస్తున్నామన్నారు. గవర్నర్‌కు కూటమి తరపున కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలని కోరామన్నారు. ఇది రాజ్యాంగ పరమైన పక్రియ అని.. గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటుకు చంద్రబాబును ఆహ్వానిస్తారని నాదెండ్ల చెప్పారు. ఆంధప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం, సుపారిపాలన కూటమితోనే సాధ్యం అని చెప్పారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు ఏర్పాట్లన్నీ పూర్తవగా.. చిన్న చిన్న పనులను సైతం పూర్తి చేస్తున్నారు. బుధవారం ఉదయం 11.27 గంటలకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, సినీ ప్రముఖులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నాయి. గన్నవరం ఎయిర్‌పోర్ట్ సమీపంలో చంద్రబాబు నాయుడు ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ఆయన చేత గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించనున్నారు. అందుకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బరిలో నిలిచి గెలిచింది. 175 అసెంబ్లీ స్థానాలకు గాను 164 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటు చేయాలంటూ టీడీపీ అధినేత చంద్రబాబును ఏపీ గవర్నర్ కోరారు. ఉదయం విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో కూటమి ఎమ్మెల్యేలంతా చంద్రబాబును పార్టీ నేతగా ఎన్నుకున్నారు. ఇక కూటమిలోని జనసేన. బీజేపీ ఎమ్మెల్యేలకు కీలక మంత్రి పదవులు దక్కే అవకాశాలున్నట్లు ఓ చర్చ సైతం సాగుతుంది. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో బుధవారం విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. విజయవాడ నగరం నుంచి గన్నవరం వెళ్లే వాహనాలను పోలీసులు మళ్లించనున్నారు. విజయవాడ రామవరప్పాడు రింగ్ నుంచి గన్నవరం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి వెళ్లే వాహనాలతో పాటు.. అంబులెన్స్, అత్యవసర ఆరోగ్య చికిత్స వాహనాలకు మాత్రమే అనుమతి ఉండనుంది. అలాగే గన్నవరం వెళ్ళే ఇతర వాహనాలు అన్నిటినీ నిలిపి వేయనున్నారు. కేవలం పాసులు ఉన్న వారికే అనుమతి ఇవ్వనున్నారు. ఇక విజయవాడలో సాధారణ వాహనలు కూడా మళ్లించనున్నారు. విజయవాడ నుంచి ఏలూరు, విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలకు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బెంజ్ సర్కిల్ నుంచి కంకిపాడు-పామర్రు-హనుమాన్ జంక్షన్-ఏలూరు వైపు మళ్లిస్తారు. అలాగే.. వియవాడ వెలుపల ట్రాన్స్ పోర్టు వాహనాలను మళ్లించనున్నారు.

## నీట్ పరీక్ష రద్దు చేయడం
# కుదరదు

మొదటిపేజీ తరువాయి..

అలా చేస్తే పరీక్షకు ఉన్న గౌరవం, పవిత్రత దెబ్బతింటాయి. అందువల్ల ఈ ఆరోపణలపై మాకు సమాధానాలు కావాలని ధర్మాసనం పేర్కొంది. దీనిపై స్పందన తెలియజేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది. ఇక, ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల కౌన్సిలింగ్ పక్రియపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా ఎన్‌టీఏ తమ సమాధానం తెలియజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది మే 5వ తేదీన నీట్ యూజీ -2024 ప్రవేశ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. జూన్ 4న ఫలితాలను ప్రకటించారు. అయితే తొలుత జూన్ 14న ఫలితాలను వెల్లడిస్తామని చెప్పి.. అంతకంటే ముందే ఓట్ల లెక్కింపు జరుగుతుండగా విడుదల చేయడం వివాదానికి దారితీసింది. ఈ ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు ఆలిండియా మొదటి ర్యాంక్ రాగా, వారిలో ఒకే పరీక్ష కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం పలు అనుమానాలకు దారితీసింది. ఈ పరీక్షలో పేపర్ లీకేజీ జరిగిందని, ఫలితాల్లోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ సహా పలు విపక్షాలు ధ్వజమెత్తాయి. దీంతో ఆరోపణలపై విచారణకు యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ సారథ్యంలో నలుగురు సభ్యులతో కమిటీ వేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ క్రమంలోనే దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.



షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

## ప్రకాశం



# దటీజ్ విగ్నేష్‌రెడ్డి...!

- తండ్రికి తగ్గ తనయుడు
- తండ్రి గెలుపు కోసం అహర్నిశలు కృషి
- చిన్న వయస్సులోనే పెద్ద బాధ్యత
- పొదిలి మండలంలో మెజార్టీకి మాస్టర్ ప్లాన్
- సీనియర్ నేతలు, యువనేతలను కలుపుకుపోయిన వైనం....
- వర్ధమాన రాజకీయ నేతగా గుర్తింపు
- ఇదీ ఎమ్మెల్యే కందుల తనయుడు విగ్నేష్‌రెడ్డి తీరు....

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 10)

దటీజ్ విగ్నేష్‌రెడ్డి....అవును విగ్నేష్‌రెడ్డి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తండ్రికి తగ్గ తనయునిగా గుర్తింపు పొందారు. మార్కాపురం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా టీడీపీ అధిష్టానం కందుల నారాయణరెడ్డికి సీటిచ్చింది. అయితే అందరితోపాటు కాకుండా సీటు విషయం ఆలస్యంగా తేల్చింది. దీంతో ఒక వైపు సమయం సరిపోక మరో వైపు రోడ్డు ప్రమాదానికి గురై నారాయణరెడ్డి పూర్తిగా కోలుకోని పరిస్థితుల్లో ఆయన కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి తండ్రి గెలుపును తన భుజస్కంధాల పై వేసుకున్నారు. చిన్న వయస్సులోనే పెద్ద భాధ్యతను స్వీకరించారు. పొదిలి మండలం పై ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగారు. సీనియర్లను, యువ నాయకులను కలుపుకు పోతూ పొదిలి మండలంలోనే తన తండ్రికి 2000 పై చిలుకు మెజార్టీ వచ్చేలా కృషి చేశారు. అందరి సహకారంతో నియోజకవర్గంలో కూడా 13000 పై చిలుకు మెజార్టీతో తన తండ్రి కందుల నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు ముఖ్య భూమిక పోషించారు. అందరిచేత శభాష్ అనిపించుకున్నాడు విగ్నేష్‌రెడ్డి....





4

## కలెక్టర్‌ను కలిసిన వై పాలెం ఎమ్మెల్యే తాటిపర్తి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)

ఒంగోలులో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ని మంగళవారం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో 14 నెలలు వాటర్ బిల్లులు, వైసీపీ శ్రేణులపై టీడీపీ వాళ్ల దాడులు, హౌస్ పట్టాలు, మంచినీటి సమస్యలను పరిష్కరించేందుకు నూతన బోర్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్‌ను యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి తగిన బిల్లులు రావాల్సినవి చేస్తామని హామీ ఇచ్చారు.



## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లావ్యాప్తంగా 12 ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు
- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వికాస్
- ప్రమాణ స్వీకారానికి జిల్లా నుంచి 32 ఆర్టీసీ బస్సులు
- విద్యుత్ దీపాలంకరణలో ప్రభుత్వ కార్యాలయాలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 11)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు జిల్లాలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. మంగళవారం ఉదయం నెల్లూరు కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా ఇన్చార్జి కలెక్టర్ వికాస్ మర్మత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న ఉదయం 11.27 గంటలకు గన్నవరం సమీపంలోని కేసరపల్లి (తరువాయి 5లో...)





## మాగుంటకు అభినందనల వెల్లువ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)

ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో పార్లమెంటు సభ్యునిగా గెలిచిన సందర్భంగా మంగళవారం మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ప్రభుత్వ అధికారులు, పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల

(తరువాయి 5లో...)



# దటీజ్ విగ్నేష్‌రెడ్డి...!





**తండ్రికి తగ్గ తనయుడు....**

కందుల విగ్నేష్‌రెడ్డి విద్యాభ్యాసం రీత్యా విదేశాల్లో ఉన్నప్పటికీ మొక్కవోని పట్టుదల, అంకుటిత దీక్ష కల్గిన వ్యక్తిగా ఉన్నారు. తన తండ్రి కందుల నారాయణరెడ్డి ఏదైనా సమస్య వస్తే దానిని పరిష్కరించే వరకు నిద్రపోరు. అందుకోసం ఎందాకైనా వెళతారు. అదే ఒరవడి విగ్నేష్‌రెడ్డిలోనూ ఉంది. ఈ క్రమంలోనే ఇటీవల కాలంలోనే స్వదేశానికి వచ్చిన విగ్నేష్‌రెడ్డి తండ్రి గెలుపు కోసం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. చిన్న వయస్సులోనే పెద్ద బాధ్యతను స్వీకరించారు. గెలుపోటములను నిర్ణయించే మార్కాపురం తర్వాత పెద్ద మండలమైన పొదిలిలో ఆయన ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ప్రతి సీనియర్ నాయకుడిని ఆప్యాయంగా వరుసలు కలిపి పిలుస్తూ యువ నాయకులను ఆదరిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల ప్రచారంలో ఎక్కడా వెనుకడుగు వేయకుండా అందరినీ కలుపుకు పోయి టీడీపీ నేతలను అబ్బురపరిచారు. తండ్రికి తగ్గ తనయునిగా పేరుపొందారు.

తండ్రి గెలుపును తన భుజస్కందాల పై కందుల నారాయణరెడ్డి గెలుపును ఆయన కుమారుడు విగ్నేష్‌రెడ్డి భుజస్కందాలపై వేసుకున్నాడు. చిన్న వయస్సులోనే పెద్ద బాధ్యతను స్వీకరించారు. తనకు కేటాయించిన పొదిలి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూనే ఉదయం, రాత్రి వేళల్లో తండ్రి నారాయణరెడ్డితో కలిసి గెలుపు కోసం ఎత్తుగడలు, వ్యూహరచన చేస్తుండే వారు. ఆ సమయంలో నారాయణరెడ్డితో కలిసి ఉండే చాలా మంది సీనియర్ నాయకులు విగ్నేష్‌రెడ్డి మాట తీరును, ఎత్తుగడలను ప్రత్యక్షంగా చూసి అబ్బురపోయిన సంఘటనలు లేకపోలేదు. నారాయణరెడ్డి గెలుపులో విగ్నేష్‌రెడ్డి పాత్ర కీలకమనడంలో ఎటువంటి సందేహం లేదు.



**సీనియర్లు, యువ నాయకులను కలుపుకుపోయిన....**

పొదిలి మండలంలోని టీడీపీ సీనియర్ నాయకులు కాటూరి వెంకట నారాయణబాబు, కాటూరి నారాయణ ప్రతాప్, మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, గునుపూడి భాస్కర్, ఆవులూరి యలమంద, డాక్టర్ స్వర్ణ గీత, సామంతపూడి నాగేశ్వరరావు, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సయ్యద్ ఇమాంసా, షేక్ రసూల్ మహమ్మద్, ఎస్ఎం భాష, యువ నాయకులు వరికుంట్ల అనిల్, షేక్ గౌస్ భాష, పోపూరి నరేష్‌బాబు, జ్యోతి మల్లిఖార్జునతో పాటు కార్యకర్తలను ఎప్పటికప్పుడు కలుపుకుపోతూ ప్రతి గ్రామంలో విగ్నేష్‌రెడ్డి ఇంటింటికి తిరిగారు. తన తండ్రి సమస్యల కోసం పోరాడిన తీరును వివరించారు. మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటు కావాలన్నా, వెలిగొండ ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తి కావాలన్నా, పొదిలి పట్టణానికి సాగర్ జలాలు సరఫరా కావాలన్నా అది తన తండ్రి గెలుపుతోనే సాధ్యమని వివరించారు. ధన బలానికి ప్రజా సేవకు మధ్య జరుగుతున్న ఎన్నికలుగా అభివర్ణించారు. తమను గెలిపిస్తే చేయబోయే అభివృద్ధిని ప్రజలు సవివరంగా వివరించారు. ప్రజలను అకట్టుకోగలిగారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో జగన్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యమనుకున్న పేదలు సైతం నారాయణరెడ్డితోనే తమ బ్రతుకులు బాగు పడతాయని మనస్సులు మార్చుకున్నారు. పోలింగ్‌బూతులకు వెళ్ళి తమ అమూల్యమైన ఓటును నారాయణరెడ్డికి వేసి గెలిపించుకున్నారు. ఈ విషయంలో విగ్నేష్‌రెడ్డి చూపించిన తెగువ, ప్రజలను ఆకట్టుకున్న విధానం పొదిలి మండల సీనియర్ నాయకులకు సైతం ఆశ్చర్యాన్ని కల్పించింది. గ్రూపు రాజకీయాలు అధికంగా ఉండే ఎన్నికలను సమిష్టి రాజకీయానికి పిలుపునిచ్చి అందరిని కలుపుకుపోవడం విగ్నేష్‌రెడ్డికి సాధ్యమైంది.





**వర్ధమాన రాజకీయ నేతగా గుర్తింపు**

టీడీపీ నాయకులకు, ప్రజలకు విగ్నేష్‌రెడ్డి వర్ధమాన రాజకీయ నేతగా కనిపించారు. ఎక్కడా తలొగ్గక, మాటల్లో తడబాటు లేకుండా ఏ సమస్యనైనా పరిష్కరించేందుకు ముందుకు వచ్చే తీరు, టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను, బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించడంలో నూటికి నూరు శాతం సఫలీకృతుడయ్యారు. నారాయణరెడ్డి రాజకీయ వారసునిగా, వర్ధమాన రాజకీయ నేతగా నువ్వు మాకు అండగా ఉండాలయ్యా అంటూ విగ్నేష్‌రెడ్డి ఎన్నికల ప్రచార నిమిత్తం గ్రామాలకు వెళ్ళిన సందర్భంలో మహిళలు హారతులు పట్టడం పలువురు సీనియర్ నాయకులను ఆకట్టుకుంది. నిజంగా నారాయణరెడ్డి కంటే ఇంకా పట్టుదలతో పని చేసే వ్యక్తిలా కనిపిస్తున్నాడని సీనియర్లు బహిరంగంగానే చర్చించుకోవడం కొసమెరుపు....! ఏది ఏమైనా తన తండ్రి కందుల నారాయణరెడ్డి అనారోగ్య రీత్యా విస్తృతంగా నియోజకవర్గ పరిధిలో రాజకీయ ప్రచారం నిర్వహించలేకపోయినప్పటికీ ఆ బాధ్యతను చిన్న వయస్సులోనే విగ్నేష్‌రెడ్డి తన భుజాలపై వేసుకుని పట్టుదలతో పొదిలి మండలంలో నాయకుల సమిష్టి కృషి తో 2000 పైచిలుకు మెజార్టీ వచ్చేలా కృషి చేయడంతో పాటు ప్రత్యర్థులను ఓడించే వ్యూహ రచనలను సైతం చేసి అంచనాలకు మించిన మెజార్టీతో తండ్రిని గెలిపించుకోవడంలో కీలకంగా నిలిచాడు విగ్నేష్‌రెడ్డి....దటీజ్ విగ్నేష్‌రెడ్డి...!



























# ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు పూర్తి

ఐటీ పార్క్ సభా ప్రాంగణంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా, ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రజలందరూ కూడా ప్రత్యక్షంగా వీక్షించేందుకు జిల్లా వ్యాప్తంగా 12 ప్రదేశాలో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

**సీఎం ప్రమాణస్వీకారాన్ని వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసిన ప్రదేశాలు ఇవే!**

నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణం, కోటమిట్ట షాదీమంజిల్, స్టోన్‌హౌస్‌పేటలోని బివిఎస్ హైస్కూలు, గాంధీబొమ్మ సమీపంలోని స్వతంత్ర పార్కు, నెల్లూరురూరల్ మండల పరిధిలోని కస్తూర్బ కళాక్షేత్రం, మాగుంటలేఅవుట్‌లోని అనిల్‌గార్డెన్స్‌లో సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే కందుకూరులో వెంగమాంబ కల్యాణ మండపం, కావలిలో బృందావనం కల్యాణ మండపం, ఆత్మకూరులో రవితేజ కల్యాణ మండపం, బుచ్చిరెడ్డిపాలెంలో ఎంఎం ఫంక్షన్‌హాలు, వెంకటాచలం సమీపంలోని శ్రీడ్స్ కల్యాణ మండపం, ఉదయగిరిలోని టీటీడీ కల్యాణ మండపాల్లో సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు.

**గన్నవరానికి 32 బస్సులు**

ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలను గన్నవరం తీసుకెళ్లేందుకు జిల్లా వ్యాప్తంగా 32 బస్సులు ఏర్పాటు చేశారు. ప్రతి నియోజకవర్గానికి రెండు ఆర్టీసీ బస్సులు నిర్దేశించిన ప్రాంతాల నుంచి గన్నవరం చేరుకుంటాయి. నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గం నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్, కోవూరుకు జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, కావలి, కందుకూరుకు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజక వర్గాలకు బాపిరెడ్డి, సర్వేపల్లికి డిఆర్ఓ లవన్న బస్సులకు సంబంధించిన ఇన్చార్జులుగా వ్యవహరించనున్నారు. మంగళవారం రాత్రి 10 గంటలకు బయలుదేరి బుధవారం ఉదయం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటాయి. అక్కడ ఫ్రెష్ అప్, అల్పాహారం అనంతరం గన్నవరం సమీపంలోని ప్రమాణ స్వీకార సభా ప్రాంగణానికి చేరుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఇన్చార్జుల సమన్వయంతో పాసులు పొందిన వారిని సురక్షితంగా గన్నవరం తీసుకెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే బస్సుల్లో వెళ్లిన వారిని తిరిగి ఆయా ప్రాంతాలకు చేర్చేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

**విద్యుత్ దీపాలంకరణలో ప్రభుత్వ కార్యాలయాలు**

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. ఈనెల 12వ తేదీ రాత్రి వరకు కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ దీపాల అలంకరణ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నెల్లూరు కలెక్టరేట్‌తో పాటు అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలు విద్యుత్ కాంతులతో శోభాయమానంగా మారాయి. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్ఓ లవన్న, నుడా విసి బాపిరెడ్డి, డిఆర్డిఏ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు సాంబశివారెడ్డి, వెంకట్రావు, ఆర్టీసీ ఆర్ఎం శేషయ్య, జడ్పీ సీఈవో కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాగుంటకు అభినందనల వెల్లువ

బొకేలు, శాలువాలు కప్పి ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి వారికి తినిపించారు.























# మలేరియా వ్యతిరేక మాసోత్సవం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)**

ప్రతి సంవత్సరం జూన్ నెల ఒకటవ తేదీ నుంచి 30వ తేదీన మలేరియా వ్యతిరేక మాసోత్సవం నిర్వహిస్తున్నారు. మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహనా కలిపించడం ఈ దినోత్సవ ముఖ్యోద్దేశ్యం. ఈ కార్యమంలో భాగంగా ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని అందరు పాటించలాని, మలేరియా నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

**మలేరియా ఎలా వ్యాపిస్తుంది :** మలేరియా ఒక అంటు వ్యాధి. ప్లాస్మోడియం అనే పరాన్న జీవి వలన ఈ వ్యాది వస్తుంది. ఇది ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వల్ల వస్తుంది. వాస్తవానికి ఈ దోమల ద్వార ప్లాస్మోడియం అనే పరాన్న జీవి వొక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి వ్యాపిస్తుంది. ఈ పరాన్నజీవి రోగి కాలేయం, రక్త కణాలపై దాడి చేస్తుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోక పోతే, రోగి మరణించే అవకాశం ఉంది. ఈ మలేరియా జ్వరం ఎక్కువగా వర్షాకాలంలో వస్తుంది. (జూన్ నెల నుండి డిసెంబర్ వరకు) మలేరియా జ్వరం రకాలు: నిపుణుల అభిప్రాయం ప్రకారం, మలేరియా జ్వరం ఒకటి మాత్రమే కాదు, 5 రకాలు. అంటే, మీరు 5 రకాల పరాన్నజీవుల ద్వారా ఈ వ్యాధిని సోకవచ్చు.

ప్లాస్మోడియం ఫాల్సిపరం : ఈ పరాన్నజీవి వల్ల వచ్చే మలేరియా జ్వరం సర్వసాధారణం. ఒక వ్యక్తి సోకిన 48 గంటల తర్వాత మాత్రమే లక్షణాలను చూపించడం ప్రారంభిస్తుంది. రోగి మూర్ఛపోవచ్చు.

**ప్లాస్మోడియం వైవాక్స్ :** ఇది ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా ప్రజలలో మలేరియా రావడానికి కారకం. ప్లాస్మోడియం ఫాల్సిపరమ్ తర్వాత ఇది రెండవ అత్యంత సాధారణ మలేరియా జ్వరం.

**ప్లాస్మోడియం ఓవల్ మలేరియా :** ఈ రకమైన మలేరియా చాలా అసాధారణం. ఈ పరాన్నజీవి.. రోగి కాలేయంలో లక్షణాలను కలిగించకుండా సంవత్సరాల పాటు జీవించగలదు.

ప్లాస్మోడియం మలేరియా : ఈ పరాన్నజీవి వల్ల వచ్చే మలేరియా పేరు క్వార్టన్ మలేరియా. ఇది పైన పేర్కొన్న మలేరియా జ్వరం కంటే తక్కువ ప్రమాదకరం. ఇందులో నాలుగో రోజు రోగికి జ్వరం వస్తుంది. మూత్రంతో ప్రోటీన్ విసర్జన అవుతుంది. దీంతో రోగి శరీరంలో ప్రోటీన్ శాతం తగ్గుతుంది.

**ప్లాస్మోడియం నోలెసి :** మలేరియా పరాన్నజీవి తూర్పు ఆసియాలో కనిపిస్తుంది. రోగికి జ్వరం, వణుకుతో పాటు ఆకలి కూడా మందగిస్తుంది. ఈ సంవత్సరం ప్రపంచ మలేరియా దినోత్సవం థీమ్ సమ సమాజం కొరకు మలేరియాకు వ్యతిరేకంగా పోరాటాన్ని వేగవంతం చేద్దామన్నారు.

**మలేరియాను నిరోధించే మార్గాలు :** మీ చేతులు, కాళ్లను దోమల కాటు నుంచి రక్షించుకోండి. పొడవైన లేత రంగు దుస్తులు ధరించాలి. దోమల నివారణ మందు (మస్కిటో రిపెల్లెంట్)లను వాడాలి. దోమలు రాకుండా ఇంటి కిటికీలకు, తలుపులకు మస్కిటో నెట్ మెష్ను ఏర్పాటు చేయాలి. దోమల కాటు నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి బెడ్లపై దోమతెరలను ఉపయోగించాలి. ఇంటిలోపల, ఇంటి ఆవరణలో ఎక్కడా మూతలేకుండా కొద్దిగా నీళ్ళుకూడా నిల్వ ఉండకూడదు. ఉదాహరణకు పూలకుండీల క్రింద, పెంకులు, కొబ్బరిబోండాలు, రుబ్బురోళ్ళు, పనికిరాని వస్తువులు, పాతటైర్లు, తాగి పడేసిన టీ కప్పులు, సీసాలు, గాబులు, నీటి ట్యాంకులు, సంప్ లు, కూలర్లు, నీటి గుంటలు మొదలగునవి.

ఇంటిలో నీరు నిల్వలు ఉన్న పాత్రలపైన మూతలు పెట్టాలి. వారానికి ఒకసారి అన్ని నీటి నిల్వలను పారపోసి, పాత్రలను శుభ్రంగా తుడిచి పెట్టుకోవాలి. ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" పాటించాలి. దోమ జీవిత చక్రం ఆగటానికి "ఫ్రైడే డ్రైడే" యాప్, వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్ ద్వారా నివారించాలి. నీటి గుంటలు, చెరువులు, బావులు మొదలగు వాటిలో ప్రభుత్వ యంత్రాంగంతో "గంబూషియా" చేపలను వేయించుకోవాలి. ఇళ్ళు మరియు ఆవరణ ప్రతిరోజూ ఉదయం సాయంత్రం శుభ్రపరుచుకోవాలి. మలేరియా అని అనుమానం వచ్చిన వెంటనే ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేయించుకోవాలి. దోమలు పుట్టకుండా కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి.

దోమకాటు ఆరోగ్యానికి చేటు. కనుక సమాజంలో ప్రతి ఒక్కరూ దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మాధవీలత, మాస్ మీడియా అధికారి డి శ్రీనివాసులు, సబ్ యూనిట్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## సమస్య పరిష్కారం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 11)**



ప్రజారోగ్యం రక్షణలో మెరుగైన పారిశుద్ధ్యం కీలకమని పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా 20వ వార్డులోని సాగర్ నీళ్ల ట్యాంకుల ప్రాంతంలో ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించారు. ఈ ప్రాంతంలో పారిశుధ్యం గురించి ఫిర్యాదు చేయగా చైర్మన్ ఆ ప్రాంతంలో పర్యటించి అక్కడి ప్రజలతో క్షేత్రస్థాయిలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారుల వెంటనే పిలిపించి ఆ ప్రాంతంలో పారిశుధ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండేందుకు, పారిశుధ్యం మెరుగుపడే విధంగా ప్రజలు సహకరించాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ కార్యదర్శి మాలకొండయ్య, సూపర్‌వైజర్ ఖాదర్‌బాషా ఈ ప్రాంత నాయకులు ఖాజా మొదీన్( బాబు) తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మిక సమస్యలు పరిష్కరించాలి

## ఏఐటీయూసీ నగర నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)**

ఒంగోలు నగర పాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి నగర నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు డిమాండు చేశారు. ఒంగోలు నగర పాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు మాసాలుగా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా సమస్యలు అలాగే ఉన్నదని పరిష్కారం కాలేదని, ప్రభుత్వం మారింది అధికారులు, పాలకులు, చొరవ చూపి కింది సమస్యలు పరిష్కరించాలని లేని పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దీర్ఘకాలిక సమస్య ఈపీఎఫ్ రికార్డులు సరి చేయమని కార్మికులు దాచుకున్న సొమ్ము వాళ్ళ ప్రయాణాలకు ఉపయోగపడకుండా నిరుపయోగమైందని ఆధార్ కార్డు లోకి బ్యాంకు బుక్కులకి డేటాఫ్ బర్తులు కేవైసీలు వంటివి పెండింగ్లో ఉండి కార్మికులకి ఈపీఎఫ్ నిరుపయోగంగా మారిందన్నారు. వెంటనే ఈపీఎఫ్ రికార్డులు సరిచేసి కార్మికులకు ఉపయోగపడేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులు మంజూరు చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో కార్మికులకు మెరుగైన వైద్యం అందేలా పాలకులు అధికారులు చొరవ చూపి జిల్లా కేంద్రంలో కార్మికులకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులు ఇల్లు ఇల్లు తిరిగి చెత్త సేకరించే పుస్కాట్లు, నెట్టుడు బండ్లు చక్రాలు సరిగా లేక ఎందుకు ఇబ్బంది పడుతున్నారని అనేక పర్యాయాలు, అధికారులకు విన్నవించిన పట్టించుకోకుండా పోవడం దుర్మార్గమని చర్యమన్నారు. చెత్త సేకరించిన చెత్త డబ్బాలు లేకుండా దారేమతో కింద పడుతూ నెట్టుకుంటూ వాళ్లు నరకం అనుభవిస్తున్నారని అధికారులు చూస్తున్నారు తప్ప పట్టించుకోవట్లేదన్నారు. పెండింగ్లో ఉన్న ఒక్క నెల హెల్త్ అలవెన్స్ 6000 బకాయి కార్మికులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో అమలు కానీ 11వ పీఆర్సీ కార్మికులకు అమలు చేయాలన్నారు. 2019 సంవత్సరం కరోనా కంటే ముందు నియమించిన కార్మికులను చేర్చాలన్నారు. గత ప్రభుత్వం అమలు చేయని జీవో నంబర్-7 ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ వర్కర్ ఎవరికైనా రూ. 15000 వేతనం ఇవ్వమని జీవో చెబుతుందన్నారు. గత నాలుగేళ్లుగా వాళ్లకి రూ.12000 మాత్రమే ఇస్తున్నామన్నారు. రూ.3000 అమలు చేయలేదు దానిని వెంటనే అమలు చేయాలన్నారు. పై సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో మరణించిన సోదరులకు కుందూరు సంతాపం



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 11)**

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామానికి చెందిన సోదరులు శీలం లోహిత్ (18),శీలం సాయి (16) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మరణించగా, విషయం తెలుసుకున్న గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

# నీరు, మట్టి పరీక్షల పై రైతులకు అవగాహన



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 11)**

మండలంలోని వేములకోట గ్రామంలో ఉద్యానవన శాఖ పర్యవేక్షణలో డిజిటల్ గ్రీన్ ఆధ్వర్యంలో రైతులకు నీరు, మట్టి పరీక్షల గురించి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ గ్రీన్ జిల్లా కో ఆర్డినేటర్ కమలాకర్ మాట్లాడుతూ మట్టి పరీక్షలు ఎలా తీయాలి, వాటి వలన కలుగు ఉపయోగాలైన నేలలో ఉదజని సూచిక, స్థూల, సూక్ష్మ పోషకాల లభ్యత ఎంత మేర ఉందనే విషయాలు తెలుస్తాయన్నారు. దానిని బట్టి రైతులు విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి, మట్టిపరిక్షల ఆధారంగా వచ్చిన ఫలితాలకు ఆనుగుణంగా తగు మోతాదులోనే రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడుకోవచ్చుని, దీని ద్వారా రైతులకు పెట్టుబడి తగ్గడమే గాక, మంచి నాణ్యమైన దిగుబడులు వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, ఉద్యానవన అధికారి రమేష్ మండలంలోని వీఏఏలు, వీహెచ్ఏలు, యంపీఈఓలు రైతులు పాల్గొన్నారు.

# ఏరువాక పౌర్ణమి విజయవంతం చేయాలి

## ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)**

ఒంగోలు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న జరిగే ఏరువక పౌర్ణమి విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి.వి ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఒంగోలు మల్లయ్య లింగయ్య భవనంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే హనుమరెడ్డి అధ్యక్షతన జరిగిన ఏపీ రైతు సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులకు ఎకరాకు సాగు సాయం కింద రూ.15,000 అందించాలని, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు రాయితీపై అందించాలని, డీజిల్, పెట్రోల్‌ను రాయితీపై ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రకృతి వ్యవసాయంపై పనిచేసే కార్యకర్తలకు 16 నెలల నుంచి గౌరవ వేతనం అందలేదన్నారు. తక్షణమే నిధులు మంజూరు చేయాలన్నారు. ఏపీ రైతు సంఘం గ్రామ శాఖల ఏర్పాటు, సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా కమిటీ సమావేశాలను ఏరువాక పౌర్ణమిలోపే నిర్వహించాలన్నారు. మూడు గ్రామాల్లో తగ్గకుండా గ్రామ శాఖలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ వెలుగొండ, గుండ్ల కమ్మ, సంగమేశ్వర ప్రాజెక్టులకు అవసరమైన నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ పరివాహక ప్రాంతంలో చీర్వా నుప్పలపాడు, కీర్తి పాడుల చెక్ డాం పనులు ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు బి రామయ్య, పీవీ కొండయ్య, జి బాలిరెడ్డి, లెనిన్, టీవీ శేషయ్య, జి ప్రసాద్, అంకయ్య, ఆంజనేయులు, సాంబశివరావు, అంజయ్య పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలి

## 24న రాష్ట్రవ్యాప్త ఆందోళనకు అఖిల భారత రైతు కూలీ సంఘం పిలుపు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతాంగానికి ఎరువులు, విత్తనాలు వెంటనే సబ్సిడీతో సరఫరా చేయాలని, నకిలీ విత్తనాలు అరికట్టాలని, కౌలు రైతులకు సబ్సిడీ విత్తనాలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో జూన్ 24వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నాలు నిర్వహించి అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందజేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. జూన్ 11వ తేదీన ఒంగోలులో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు వంకల మాధవరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఇటీవల జరిగిన లోక్‌సభ శాసనసభ ఎన్నికల ఫలితాలను సమీక్షించింది. ఉత్తరాది రాష్ట్రాలలో బీజేపీ ప్రభుత్వం ఓటమి చెందడంలో లేదా భారీగా సీట్లు తగ్గడంలో రైతాంగ ఉద్యమాల యొక్క ప్రభావం స్పష్టంగా కనిపించిందని సమావేశం అభిప్రాయపడింది. పంజాబ్లో ఒక్క పార్లమెంట్ స్థానాన్ని గెలవలేకపోవడం హర్యానాలో ఐదు స్థానాలని కోల్పోవడం ఉత్తరప్రదేశ్లో, తగ్గటం రాజస్థాన్లో సీట్లు తగ్గడం కచ్చితంగా వ్యవసాయాన్ని కార్పొరేటీకరించే మోడీ ప్రయత్నాలకు రైతాంగ పోరాటాలు పెద్ద ఎదురుదెబ్బని తీసాయని సమావేశం అభిప్రాయపడింది. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు కొనసాగినప్పటికీ రాష్ట్రంలో వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు బిగించడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకురావడం తదితర రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా జగన్ ఓటమిలో రైతుల పాత్ర కూడా ప్రముఖంగా కనిపించిందని సమావేశం అభిప్రాయపడింది. నూతనంగా అధికారానికి వస్తున్న చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతాంగానికి పెట్టుబడి సాయాన్ని 20000 వెంటనే రైతాంగానికి అందజేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలని 600 రూపాయలు రోజు కూలి ఉండాలని అఖిలభారత రైతుకుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం 1977 అసైన్మెంట్ చట్టాన్ని సవరించింది. సవరించిన చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని అసైన్మెంట్ చట్టం పగడ్బందీగా అమలు చేసి దళితుల భూముల్ని దళితులకే దక్కే విధంగా చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు-కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో అఖిలభారత రైతు-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.నరసింహులు,రాష్ట్ర సహాయ కార్యదర్శి కే నాంచార్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి, మేకల ప్రసాదు, ఎన్.నాగరాజు, సి.యస్ సాగర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురాంతకం జిల్లా స్థాయి క్రెడిట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేత ఉప్పల్ టైగర్



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జూన్ 11)**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూత్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా త్రిపురాంతకం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మంగళవారం బొందలపాటి చిన్న వెంకటస్వామి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ హెూరా హెూరీగా జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం త్రిపురాంతకం ఉప్పల్ టైగర్ టీమ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ టీమ్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఉప్పల్ టీమ్ పది ఓవర్లలో 81 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ దిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ టీమ్ 70 పరుగులు చేసి ఓడిపోయారు. విజేత ఉప్పల్ టైగర్ టీంకు మొదటి బహుమతిని రూ.30,116 త్రిపురాంతకం మండల సచివాలయాల కన్వీనర్ చల్లా యల్లారెడ్డి చేతుల మీదగాను, రెండో బహుమతి రూ.20.116, పి. క్రిష్ణ రియల్ ఎస్టేట్ మేడపి , మూడో బహుమతి రూ. 15.116 యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ సింగారెడ్డి పోలిరెడ్డి చేతుల మీదగా అందజేశారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం శ్రీనివాసరావు చేతుల మీదగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడకారులందరూ క్రీడాస్పూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు.

# కిమ్స్‌లో కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 11)**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఓటమిని తట్టుకోలేక అస్వస్థకి గురైన నల్లబోతుల శ్రీనివాస్ గత నాలుగు రోజుల నుంచి కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. పెద్దారవీడు మండలం ప్రగల్లపాడు గ్రామానికి చెందిన నలమోతుల శ్రీనివాస్‌ని మంగళవారం ఉదయం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ పరామర్శించిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు అధైర్య పడొద్దని, నీకు మేమున్నామంటూ ధైర్యం చెప్పి అనంతరం హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు బద్వీడు పంచాయతీ నాయకులు సర్పంచ్ సుబ్బయ్య, సచివాలయ కన్వీనర్ శంబయ్య, వైసీపీ నాయకులు కొండయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే స్వామి





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 11)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టబోతున్న నారా చంద్రబాబు నాయుడుని కొండపి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి బుధవారం అమరావతిలో కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా కొండపి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు గా హ్యాట్రిక్ సాధించిన దేశం పార్టీ వీర విధేయుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే స్వామి పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తెలుగుదేశం పార్టీని కనిపెట్టుకొని పార్టీ సిద్ధాంతాలకు లోబడి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచి పార్టీకి వీర విధేయుడులాగా కొండపి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల్లో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు అండగా నిలిచి ప్రజల పక్షాన నిత్యం పోరాడుతూ ఎమ్మెల్యే స్వామి పార్టీకి ఎన్నో సేవలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే స్వామి పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే స్వామి నారా చంద్రబాబు నాయుడు కలిసి ప్రత్యేకంగా అమరావతిలో బుధవారం నాడు శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల కొండపి నియోజకవర్గం ప్రజానికం డాక్టర్ శ్రీ డోలాబాల వీరాంజనేయ స్వామి పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పలువురు శుభాకాంక్షలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న శుభ సందర్భంగా ప్రకాశం జిల్లా కొండపి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ యాడ్ మాజీ వైస్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పులి ప్రసాద్ యాదవ్, సాగునీటి చెరువు మాజీ చైర్మన్ పులి మాల కొండయ్య యాదవ్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కొండపి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మూడుసార్లు ముచ్చటగా కొండపి నియోజకవర్గంలో హ్యాట్రిక్ సాధించి తెలుగుదేశం పార్టీ కొండపి కోటపై సైకిల్ గుర్తు గెలుపు జెండా ఎగరవేసి చరిత్ర సృష్టించిన కొండపి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు గౌరవనీయులైన డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి పట్ల ప్రత్యేకంగా పులి ప్రసాద్ యాదవ్, పులి మాలకొండయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. కొండపి నియోజకవర్గం పరిధిలో ఆరు మండలాల్లో ఎమ్మెల్యే స్వామి సేవలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో అవసరమని, పై ఇద్దరు నేతలు ప్రత్యేకంగా తెలియజేస్తున్నారు. కొండపి నియోజకవర్గంలో మూడుసార్లు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడుగా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టిన డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి పట్ల పులి ప్రసాద్ యాదవ్, పులి మాలకొండయ్య యాదవ్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ఆదోని వామ్ వారిచే ఉచిత కంప్యూటర్ శిక్షణ





(షణ్ముఖ వెలుగు, ఆదోని, జూన్ 11)
ఆదోని పట్టణ వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (వామ్) ఆధ్వర్యంలో మైక్రోటెక్ కంప్యూటర్స్ నిర్వాహకులు నాయకంటి రఘు, శ్రీదేవి సౌజన్యంతో ఆర్థికంగా వెనుకబడిన 20 మంది బాల,బాలికలకు నెలరోజులపాటు 5000/- విలువగల ఉచిత కంప్యూటర్ శిక్షణ (ఎంఎస్ ఆఫీస్, వర్డ్, ఎక్సెల్, పవర్‌పాయింట్ మొదలైనవి) నెలరోజుల పాటు నేర్పించి సొంతంగా జీవనోపాధి కల్పించే దారి చేయించామని ఆదోని పట్టణ వామ్ అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ "ముగింపు ఉత్సవము" మైక్రోటేక్ ఆఫీస్‌లో ఘనంగా జరిపి ఉత్తీర్ణులైన బాల బాలికలకు ఉత్తీర్ణతా ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి సత్కరించామన్నారు. వామ్ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతా నాయకంటి శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి వామ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారి శ్రీనాథ్ గుప్తా, నాయకంటి రఘు, డైరెక్టర్లు యాదగిరి వెంకటేశ్వర్లు, కుప్ప రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జర్నలిస్ట్ భవన్‌లో సమావేశం

### కేరోటిడ్ డాప్లర్ పరీక్ష ఉచితంగా చేసేందుకు హెల్త్ కార్డుల పంపిణీ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 11)
ఈ నెల 12వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు నెల్లూరు నగరంలోని జర్నలిస్ట్ భవన్‌లో యామిని న్యూరో హాస్పిటల్ అధినేతలు డాక్టర్ యామిని డీఎం న్యూరాజిస్ట్, డాక్టర్ హర్షవర్ధన్ ఎండీ డీవీఎల్ పత్రిక సమావేశం నిర్వహిస్తారు. జర్నలిస్ట్ మిత్రులు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు. 5 వేల రూపాయలు విలువ చేసే"కేరోటిడ్ డాప్లర్ పరీక్ష విలేకరులకు ఉచితంగా చేసేందుకు హెల్త్ కార్డులు మంజూరు చేస్తారన్నారు. పూర్తి వివరాలకు 8498084064, 9059434797, 9866606778ను సంప్రదించాలన్నారు.

## మాగుంటను కలిసిన ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)
ఇటీవల ఎన్నికల ఫలితాల అనంతరం ఒంగోలు ఎంపిగా గెలుపొందిన మాగుంట శ్రీనువాసులురెడ్డిని పామూరు రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంట ప్రకాశం జిల్లా పశుసంవృద్ధిక శాఖ మాజీ జిల్లా అధ్యక్షుడు కుప్ప రంగాసాయి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక గుడి ఆధ్వర్యంలో డాక్టర్ కేశవ, శ్రీనుకు ఘన సత్కారం




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 11)
కందుకూరు పెద్ద బజారులోని స్కందపురి శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ ప్రెసిడెంట్ బొగ్గవరపు వెంకట సత్యనారాయణ , కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు దంపతులకు ప్రత్యేక పూజలు జరిపించి, వేద ఆశీర్వచనం అందజేశారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా వారు ఇరువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తోటి ఆర్య వైశ్యులు, వారు గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న వివిధ రకాల సేవలను గుర్తిస్తూ ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకోవడం సమాజంలో మేము చేసే సేవా కార్యక్రమాల బాధ్యతను పెంచిందన్నారు. సమాజానికి మరిన్ని సేవలు అందించే దిశగా అందరి సహాయ, సహకారంతో ముందుకు సాగుతామన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కందపురి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రెసిడెంట్ బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, శ్రీ కోదండ రామాలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు గ్రంధి శ్రీనివాసులు, అలవాల మాధవ, పేటేటి కృష్ణ, నీలిశెట్టి రాజా,శీతాళం విప్రనారాయణ, స్వామి, సుధాకర్, చీదెళ్ల రాజా, కొత్తూరు సుధాకర్‌రావు, చలంచర్ల సుబ్బారావు, మహేంద్ర, పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



## ఏపీ ఎంసెట్‌లో శ్రీ హర్షిణి విద్యార్థులకు ర్యాంకులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)
ఏపీ సెట్ 2024 ఫలితాల్లో శ్రీహర్షిణి విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. బైపిసి విభాగంలో ఆవుల అర్చన రాష్ట్ర స్థాయిలో 5435 ర్యాంకు గొర్రె ముచ్చు అనూష 779వ ర్యాంకు సాధించింది. అదే విధంగా ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయి 813వ ర్యాంకు, ఎడమ కంటి జాహ్నవి 99 ర్యాంకులను సాధించారు. 12 మంది విద్యార్థులు 10,000కు పైగా ర్యాంకులను సాధించారు. శిక్షణ తీసుకున్న 85 మంది విద్యార్థులలో 80 మంది క్వాలిఫై అయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

# ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో
# నెల్లూరు జిల్లా ఎమ్మెల్యేలు








**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 11)**

విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఎన్డీఏ ఎమ్మెల్యేల సమావేశం జరిగింది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురంధేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ సమావేశంలో, ఎమ్మెల్యేలంతా ఏపి నూతన సిఎంగా చంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. వారందర్నీ సమావేశంలో నారా లోకేష్ పేరు పేరున పలకరించారు. నెల్లూరు సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు పొంగూరు నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకార్ల సురేష్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సమావేశంలో పాల్గొన్నారు. వారందర్నీ లోకేష్ పేరు పేరునా పలకరించారు. సమావేశానికి ముందు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, ఆయన కుమార్తె చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయన్ను కలిసి సత్కరించారు.

# జిఓ నెం 117ను రద్దు చేయాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)**

ప్రకాశం జిల్లా యు.టి.యఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం మంగళవారం పతావిష్కరణతో ప్రారంభమైంది. యస్.టి.యఫ్.ఐ పతాకాన్ని యు.టి. యఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె. శ్రీనివాసరావు, ఆవిష్కరించారు. యు.టి.యఫ్ పతాకాన్ని జిల్లా గౌరవాధ్యక్షుడు యస్. రవి ఆవిష్కరించారు. ఉద్యమ గీతాలతో జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు ఆహ్వానంతో జిల్లా అధ్యక్షుడు ఓ.వి. వీరారెడ్డి అధ్యక్షతన సభా కార్యక్రమం ప్రారంభమైనది. సంఘ కార్యకలాపాలను సమీక్షిస్తూ నివేదికను ప్రధాన కార్యదర్శి ప్రవేశపెట్టారు. యు.టి.యఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్.యస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను విచ్ఛిన్నం చేసిన జి.వో.నెం 117ను వెంటనే రద్దుచేయాలన్నారు. 6 రకాల స్కూళ్ళ విధానం రద్దు చేయాలన్నారు. ఈ జీవో ఫలితంగా పాఠశాలలు మూత, ఉపాధ్యాయుల పోస్టుల కుదింపు, సింగిల్ మీడియం తదితర చర్యల వల్ల పాఠశాల వ్యవస్థ ఉనికి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. మన విద్యారంగం బాగుపడాలంటే ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి బాల, బాలికలకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో అదనంగా ఒక గంట పనిచేసి పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ఒకే తరహా సిలబస్ ను ప్రవేశపెట్టాలని, ఉపాధ్యాయుల పోస్టులు భర్తీచేసి ప్రతి క్లాసుకు ఒక ఉపాధ్యాయుని నియమించి ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తప్పించి బోదనకే పరిమితం చేయాలని అమ్మ వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం కావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె శ్రీనివాసరావు మాట్లాడుతూ యు.టి.యఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా జరుగుతున్న మధ్యంతర కౌన్సిలింగ్ సభ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాస్వామిక వాతావరణంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల వర్గాలకు ఫ్రెండ్లీ ప్రభుత్వంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం చేసేవిధంగా ప్రభుత్వ విదానాలుండాలని కోరారు. డిశంబర్ 14,15,16,17 తేదిలలో కాకినాడలో జరిగే యు.టి.యఫ్ స్వర్ణోత్సవ సభలు, విద్యారంగం మీద ప్రత్యేక కార్యచరణ తీసుకొస్తాయని ప్రతి యు.టి.యఫ్ సభ్యుడు పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

**తీర్మానాలు :** పాఠశాలలు విలీనం రద్దు చేయాలి, 11వ పి.ఆర్.సి బకాయిలు వెంటనే చెల్లించాలని తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ సభలో యు.టి.యఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె.యస్.యస్. ప్రసాదావు, జె.వి.వి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామారావు, జిల్లా గౌరవాధ్యక్షులు యస్. రవి,అధ్యక్షులు ఓ.వి. వీరారెడ్డి, సహాధ్యక్షులు షేక్. అబ్దుల్ , సహాధ్యకురాలు జి. ఉమామహేశ్వరి, కోశాధికారి యన్.చిన్నస్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్ యం.రాము, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్స్, జిల్లా కౌన్సిలర్స్, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 11)**

జిల్లాలోని పలు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్(పోలీసు కవాతు) నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ కె.ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. శాంతిభద్రతలు పరిరక్షణే ద్యేయంగా సమస్యాత్మక ప్రాంతాలలో ప్రధాన రహదారులు, కూడళ్లలో నెల్లూరు పోలీసుల ఫ్లాగ్ మార్చ్ కొనసాగుతుందన్నారు. జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో, సీఐ సమక్షంలో సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు (ఫ్లాగ్ మార్చ్) ఉంటుందన్నారు. ఎన్నికల కౌంటింగ్ తర్వాత కూడా గ్రామాల్లో హింసకు తావులేకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అల్లర్లు, వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. అల్లరు, ఘర్షణ, వివాదాలకు దూరంగా ఉండాలని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ జీవించాలన్నారు. అంతేగాక ప్రజలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.



# ఎన్టీఏ శాసన సభా సమావేశంలో ఎమ్మెల్యే నారాయణ

### సమావేశంలో నారా లోకేష్‌ను కలిసిన నారాయణ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 11)**

అమరావతిలోని ఏ కన్వెన్షన్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఎన్డీఏ శాసన సభా సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని టీడీపీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలందరూ నారా చంద్రబాబు నాయుడుని శాసనసభ పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను నారాయణ కలిశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com